ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

fb.com/vaartha Digital


Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-06-2025 శనివారం





## 352 కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు



**తెలంగాణ** రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేశారని, అవి రేవంత్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో దాని ప్రభావం పెరిగింది. వీడియోలో ఉన్న మాటలు తీవ్రమైన అవమానంగా ఉన్నాయని, పరువు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ విచారణ వేళ రెచ్చగొట్టే వ్యాఖ్యల ఉద్దేశం? కాళేశ్వరం అవకతవకలపై మాజీ సీఎం కేసీఆర్‌ను విచారణలో ప్రశ్నిస్తున్న ఈ సందర్భంలో, ఇలా మాట్లాడటం ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నంగా ఉందని బాల్మూరి ఆరోపించారు. సాక్ష్యాలతో సహా ఫిర్యాదు ఫిర్యాదుకు బలం చేకూర్చేందుకు పలు సోషల్ మీడియాపోస్టులను ఆధారాలుగా సమర్పించారు. వీటిలో వీడియో క్లిప్స్‌తో పాటు కొన్ని గ్రాఫిక్స్ కూడా ఉన్నట్లు సమాచారం. భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు పోలీసులు ఈ ఫిర్యాదును పరిశీలించి విచారణ ప్రారంభించారు. అందులో భాగంగా కేటీఆర్‌పై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 353 (2), 352 కింద కేసు నమోదు చేశారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యాఖ్యలపై కఠిన చర్య ఈ సెక్షన్ల ప్రకారం ప్రజా శాంతికి భంగం కలిగించే ప్రకటనలు చేయడం నేరంగా మారుతుంది. కేటీఆర్ వ్యాఖ్యలు కూడా వస్తాయని పోలీసులు అభిప్రాయ పడ్డారు. ఈ పరిణామంతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పర్వం మొదలయ్యే అవకాశముంది. కేసు ఎలా ముందుకెళ్తుందన్న దానిపై అందరి దృష్టి ఉంది.

## కేటీఆర్ ఓ దద్దమ్మ అంటూ మంత్రి పొంగులేటి ఫైర్



**తెలంగాణ** రాజకీయాల్లో మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, కేటీఆర్‌ను ఉద్దేశించి పదేళ్ల అధికారంలో ఉండి ఒక్కరికి ఇల్లు కూడా ఇవ్వలేని దద్దమ్మ" అంటూ ఘాటుగా స్పందించారు. కేటీఆర్‌కి భవనాలు.. పేదలకి మాత్రం ఇళ్లువద్దా? పొంగులేటి మాట్లాడుతూ కేటీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. మీరు హైదరాబాద్ లో పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారు. కానీ పేదవాడి కోసం ఒక్క ఇల్లైనా కట్టారా?" అంటూ ప్రశ్నించారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను బీఆర్ఎస్ నాయకులు అర్థం చేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో కాంగ్రెస్ చిత్తశుద్ధి తెలుస్తోంది ఇందిరమ్మ ఇళ్ల ద్వారాకాంగ్రెస్ చిత్తశుద్ధి తెలుస్తోంది ఇందిరమ్మ ఇళ్ల ద్వారా కాంగ్రెస్ చిత్త పేదలకు నిజమైన మద్దతు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో అనేక చేసి అమలు చేయలేదని విమర్శించారు.

## 274కి చేరిన మృతుల సంఖ్య



గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 274కి చేరడం, దానిని భారత విమానయాన చరిత్రలో ఒక అత్యంత విషాదకర ఘటనగా నిలిపింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం మేఘానినగర్‌లోని ఓ భవనంపై కుప్పకూలింది. దీంతో విమానంలోని ప్రయాణికులు, సిబ్బందితో పాటు కొంతమంది స్థానికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. లండన్‌కి వెళ్లాల్సిన ఏఐ171 విమానంలో మొత్తం 242 మంది ఉన్నారు. అందులో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది. కానీ ఈ ఘోర ఘటనలో కేవలం ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనా స్థలానికి వెంటనే అత్యవసర సిబ్బంది, సహాయక బృందాలు చేరాయి. విమాన శకలాల నుంచి అధికారులు బ్లాక్ బాక్స్‌లను రికవర్ చేశారు. అందులో ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ ఉన్నాయి. వాటిలో ఒకటి కొంత దెబ్బతిన్నా, రెండూ విశ్లేషణకు సిద్ధంగా ఉన్నాయి. వాతావరణం ప్రమాదానికి కారణం కాదని అధికారులు స్పష్టం చేశారు. అదే సమయంలో, టేకాఫ్ సమయంలో విమానం ల్యాండింగ్ గేర్ సరిగా లేకపోవడం, ఫ్లాప్స్ పొరపాటుగా ఉండటం వంటి అంశాలపై నిపుణులు అనుమానాలు వ్యక్తం చేశారు. డీజీసీఏ భద్రతా తనిఖీల ఆదేశం ఈ ఘటన నేపథ్యంలో డీజీసీఏ ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానాలపై అదనపు భద్రతా తనిఖీలు జరిపేలా ఆదేశాలు జారీ చేసింది. సాంకేతిక లోపం లేదా మానవ తప్పిదం కారణం అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. పరితాపంతో ప్రభుత్వం, టాటా గ్రూప్ చర్యలు టాటా గ్రూప్ ఈ ఘటనపై స్పందించి, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి పరిహారం ప్రకటించింది. గాయపడినవారికి చికిత్స ఖర్చులు సంస్థ భరించనుంది. కేంద్ర ప్రభుత్వం, ఎయిర్ ఇండియా కలిసి సహాయక చర్యలు చేపట్టాయి. ప్రధాని మోదీ స్పందన: దేశం విషాదంలో ప్రమాద స్థలాన్ని సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంఘటనను "మాటలకు అందని విషాదం"గా పేర్కొన్నారు. దేశం మొత్తం బాధితుల కుటుంబాలకు సంతాపం తెలుపుతోందన్నారు.

## 22 నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికుల సమ్మె



**ఆంధ్రప్రదేశ్‌లో** మున్సిపల్ కార్మికుల ఉద్యమం ఉధృతంగా మారింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఈ నెల 22వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగనున్నట్లు ట్రేడ్ యూనియన్లు ప్రకటించాయి. తమ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తోగత 38 రోజులుగా నిరసనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని కార్మిక సంఘాలు ఆరోపించాయి. జీతాల పెంపుపై నిర్లక్ష్యం – కార్మికుల ఆవేదన తక్కువ జీతాలపై జీవనం సాగించడం ఎంతో కష్టమైందని, ధరలు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో కనీస వేతనం కూడా అందకపోవడం దురదృష్టకరమని కార్మికులు వాపోతున్నారు. తమ జీతాలను సమీక్షించి పెంచాలని ఎన్నో మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన కనపడలేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో రెండుసార్లు జరిగిన చర్చలు ఫలించలేదని, దీంతో ఇక సమ్మె తప్పదని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ స్పందనపై ఉత్కం కార్మికుల సమ్మెకు వెళ్లడంతో మున్సిపల్ సేవలు స్తంభించే అవకాశం ఉందని అంచనా. తడి, పొడి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కీలక సేవలు తీవ్రంగా ప్రభావిత మయ్యే అవకాశ ముంది. సమ్మెను నివారించేందుకు ప్రభుత్వం చొరవ లేదా అన్న అంశంపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే స్పందించి, సమస్యలు పరిష్కరించి, సమ్మెను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గుప్త నిధుల పేరుతో దొంగ బాబా

### : బాబాను అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు




ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు దొంగ బాబాలు దోచుకుంటున్నారు. ఆర్థికంగా కుంగిపోయినవారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని లక్ష్యంగా చేసుకుని గుప్త నిధుల మాయ చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి మోసాలు జరుగుతున్నా, తాజాగా కరీంనగర్‌లో ఓ ముఠా అరెస్ట్ కావడం చర్చనీయాంశమైంది. శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన గజ్జి ప్రవీణ్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆరోగ్య సమస్యలు కూడా వెంటాడు తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒక దొంగ బాబా దగ్గరకు వెళ్లాడు. అదే అతని మోసాల మొదలు అయింది. బంగారం ఉందని చెప్పి బెదిరింపులు దొంగ బాబా ముఠా అతనికి బంగారం మీ ఇంటి పక్కనే పాతిపెట్టబడి ఉందని నమ్మించారు. దాన్ని బయటకు తీయాలంటే ప్రత్యేక పూజలు చేయాలనీ, లేదంటే కుటుంబం ప్రమాదంలో పడుతుందని బెదిరించారు. భయంతో గజ్జి ప్రవీణ్ చెప్పినవన్నీ నమ్మాడు. దశలవారీగా పూజలు చేస్తామని చెప్పి దొంగ బాబాల గ్యాంగ్ అతని నుంచి మొత్తం రూ.15.30 లక్షలు వసూలు చేశారు. కొంత పూజ సామాగ్రి కొన్నారు. తర్వాత ఓ గొయ్యి తవ్వి అందులో ముందే దాచిన డబ్బా తీసిఇదే బంగారం" అని నమ్మబలికారు. ఇంకా డబ్బులు కావాలని పీడించారు. కొత్తపల్లికి వెళ్లిన బాధితుడు, పోలీసులకు ఫిర్యాదు ఇంకా డబ్బులు ఇవ్వలేనని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు. ఈన్నాల రాజు, మిర్యాల దుర్గయ్య, పెనుగొండ రాజు, చల్ల అజయ్, ఈర్నాల సతీశ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.15.30 లక్షలు, ఏడు తులాల బంగారం, మూడు కార్లు, ఏడున్నర మొబైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాశ్ తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడే దొంగ బాబాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గుప్త నిధులు, పూజల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. విశ్వాసం పేరిట మోసం చేసే వాడిని నమ్మవద్దు.

## 6 ఏళ్ల చిన్నారిపై 75 ఏళ్ల వృద్ధుడి అరాచకం

పెద్దలపై విశ్వాసం నిలబెట్టుకోవడమంటే ఏమిటి? బాధిత బాలిక రెండో తరగతిలో చదువుతున్న చిన్నారి. ఆమె తండ్రి ఉద్యోగ రీత్యా ఇంటికి దూరంగా ఉండగా, ఆమె తల్లి బంధువులను కలవడానికి వెళ్లింది. ఈ సందర్భాన్ని వృద్ధుడు – చిన్నారి తాత – అనుకూలంగా మలుచుకొని, అమాయక బాలికను "మామిడి పండ్లు ఇస్తానని" మాయమాటలతో తన పాత ఇంటికి తీసుకెళ్లాడు. బాధితురాలి ఇంటి నుండి దాదాపు 100 మీటర్ల దూరంలో ఉన్న ఆ ఇంట్లో బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారి తన 4 ఏళ్ల సోదరి, 2.5 ఏళ్ల సోదరుడితో కలిసి ఇంట్లో ఒంటరిగా ఉండటం, నిందితుడికి అవకాశంగా మారింది. బాలిక ధైర్యంగా చెప్పిన వాస్తవాలు – వ్యవస్థ స్పందన సాయంత్రం తల్లి ఇంటికి తిరిగి వచ్చిన తరువాత బాలిక జరిగిన విషయాన్ని వివరంగా చెప్పింది. మొదట్లో గ్రామస్థులలో కొంతమంది ఈ విషయం బయటకు రాకుండా చూస్తే బాగుంటుందని సూచించినా, బాధితురాలి తల్లి తమ కూతురి కోసం న్యాయం కోరుతూ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన బంత్రా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి రాణా రాజేష్ సింగ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.

## డబుల్ డెక్కర్ విధానంలో విశాఖ మెట్రో

**విశాఖపట్నం** నగరం అనేది ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా కూడా అభివృద్ధి చెందుతున్న ప్రధాన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. పరిశ్రమలు, ఐటీ రంగం, పోర్టులు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, తాజా గ్లోబల్ గ్రీన్ యానకా వంటి పెట్టుబడుల ద్వారా విశాఖ అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న తరుణంలో నగర ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు దూకుడు కీలక సమస్యలుగా మారు తున్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించడం ద్వారా ప్రయాణికులకు సురక్షితమైన, వేగవంతమైన, హితమైన ప్రయాణాన్ని అందించేందుకు చర్యలు చేపట్టింది. డబుల్ డెక్కర్ కాన్సెప్ట్ విభిన్నతకు మారుపేరు ప్రపంచంలోనే కొన్ని నగరాలలో మాత్రమే అమలవుతున్న డబుల్ డెక్కర్ మెట్రో కాన్సెప్ట్‌ను విశాఖలో అమలు చేయడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. దీనిలో ఒకే నిర్మాణ వ్యవస్థలో మూడు లెవళ్లను ఏర్పాటు చేయడం విశేషం. నూతన విధానంలో భాగంగా నగర నడిబొడ్డున నాలుగు వరుసల పైవంతెనలు రానున్నాయి. ట్రాఫిక్ భారం తగ్గించేందుకు సమగ్ర ప్రణాళిక విశాఖ నగరానికి మెట్రోఅవసరం ఎంతగానో ఉంది. ప్రయాణికుల రద్దీ తగ్గించేందుకు, భద్రతతో కూడిన సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు మెట్రో రైలు కీలక పాత్ర పోషించనుంది. అయితే మెట్రో నిర్మాణానికి అవసరమైన స్థలం నగరంలో అందుబాటులో లేకపోవడంతో, రోడ్డు పైభాగంలోనే వంతెనలపై భాగంగా మెట్రో నిర్మించేందుకు డబుల్ డెక్కర్ విధానాన్ని రాష్ట్ర



ప్రభుత్వం ఎంపిక చేసింది. ఏపీఎంఆర్‌సీ – ఎన్హెచ్ఏఐ సంయుక్త భాగస్వామ్యం వాస్తవానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఇప్పటికే విశాఖలో 12 పైవంతెనల ప్రణాళికను సిద్ధం చేసింది. గతంలో 12 పైవంతెనలు నిర్మించాలని ప్రణాళిక వేసింది. మధురవాడ నుంచి లంకెలపాలెం మధ్య వీటి నిర్మాణానికి డీపీఆర్ కూడా సిద్ధం చేసింది. అయితే, ఇదే సమయంలో మెట్రో పనులు కూడా చేపడితే రెండు వేర్వేరు నిర్మాణాలతో ఇబ్బందులు తలెత్తడంతో పాటు, ఖర్చు కూడా అధికమవుతుందని భావించారు. రెండు ప్రాజెక్టులను సంయుక్తంగా చేపట్టడం ద్వారా స్థలంతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని అధికారులు నిర్ణయానికి వచ్చారు. ఆసియా మౌలిక వసతులు పెట్టుబడుల బ్యాంకు ఆసక్తి ఈ మార్పుల నేపథ్యంలో నాలుగు వరుసల పైవంతెనలు, మెట్రో లైనుకు కలిపి ఒకే సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారుచేయడానికి అనువైన కన్సల్టెంట్ నియామకం కోసం ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ తాజాగా ఆసక్తిగల సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. ఆసియా మౌలిక వసతులు, పెట్టుబడుల బ్యాంకు ప్రతినిధులు ఈ ప్రాజెక్టుకు రుణం ఇచ్చేందుకు ఆసక్తి చూపడం, వారు ఏపీఎంఆర్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ రామ కృష్ణారెడ్డితో కలిసి విశాఖలో పర్యటించడం ఈ ప్రాజెక్టుకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. నాగ్‌పూర్ డబుల్ డెక్కర్‌ను నమూనాగా నాగ్‌పూర్‌లో ఇప్పటికే డబుల్ డెక్కర్ విధానం విజయ వంతమైంది. ఆ ప్రాజెక్టుకు డీపీఆర్ తయారు చేసిన సంస్థ నుంచి అవసరమైన వివరాలను సేకరించి, జాతీయ రహదారుల సంస్థఅధికారులకు ఏపీఎంఆర్‌సీ సమర్పించింది.


>> 2


## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

### ఫీజుల పెంపుపై సీఎం అసంతృప్తి

**ఇంజినీరింగ్ కళాశాలల్లో వరుసగా ఫీజులు పెరుగుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాబోయే మూడేళ్ల (2025 26, 2026 27, 2027 28 విద్యా సంవత్సరాలు) కాలానికి ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు అధికారులు రూపొందించిన నివేదికను సీఎంకు సమర్పించారు.**




తెలంగాణ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల ఫీజు వ్యవస్థను చక్కదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం గంభీరంగా యోచిస్తోంది. తరచూ ఫీజులు పెరుగుతూ ఉండటాన్ని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణించారు. దీని వల్ల మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు పెద్ద భారంగా మారుతున్న విద్యా ఖర్చులను నియంత్రించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించడానికి ముందడుగు వేస్తోంది. అధికారులపై సీఎం సూటి ప్రశ్నలు ఈ నివేదికను పరిశీలించిన అనంతరం ఫీజుల పెంపునకు అనుసరిస్తున్న ప్రామాణికత ఏమిటని అధికారులను రేవంత్‌రెడ్డి ప్రశ్నించినట్లు సమాచారం. ప్రతిసారీ ఫీజులు ఎందుకు పెంచుతున్నారు? కళాశాలలు అందిస్తున్న విద్యా నాణ్యత ఏ స్థాయిలో ఉంది? యాజమాన్యాలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా?" వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. ఫీజుల ఖరారు విషయంలో ఆలస్యమైనా పర్వాలేదని, మరింత లోతుగా, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. గత ప్రభుత్వం చేపట్టిన విజిలెన్స్ తనిఖీలకు గుర్తు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి 2016 విద్యా సంవత్సరంలో, నాటి ప్రభుత్వం 40 విజిలెన్స్ బృందాలను ఇంజినీరింగ్ కళాశాలలకు పంపి, రికార్డులను తనిఖీ చేయించిందని సీఎం గుర్తుచేశారు. ఆ విజిలెన్స్ నివేదికలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయని, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను కూడా ఆయన అధికారుల నుంచి కోరినట్లు సమాచారం. స్కూల్ ఫీజుల నియంత్రణపై కూడా దృష్టి ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశాన్ని అధికారులు ప్రస్తావించగా, ఇంజినీరింగ్ విద్య తరహాలోనే పాఠశాలల ఫీజుల నియంత్రణకు కూడా ఒక సమగ్రమైన చట్టం తీసుకువద్దామని, దీనిపై కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్టు తెలిసింది. ఫీజు ఖరారులో ఆలస్యం: విద్యార్థుల్లో ఆందోళన రాబోయే 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ సీట్ల భర్తీ ప్రక్రియ జులై మొదటి లేదా రెండో వారంలో ప్రారంభం కావాల్సి ఉంది. అప్పటికల్లా ప్రభుత్వం కొత్త ఫీజులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలి. అయితే, ఫీజుల ఖరారుపై మరింత సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించిన నేపథ్యంలో మిగిలిన నెల రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యా వ్యవస్థకు గాఢమైన పరిశీలన అవసరం గతంలో కూడా కొత్త ఫీజులను సకాలంలో ఖరారు చేయని సందర్భాల్లో, పాత ఫీజులనే వసూలు చేసి, కొత్త ఫీజులు ఖరారైన తర్వాత వ్యత్యాసాన్ని సర్దుబాటు చేసుకునేలా కళాశాలలకు అనుమతిచ్చారు. ఈసారి కూడా అదే విధానాన్ని అనుసరిస్తారా, లేక ఈ సంవత్సరానికి ఫీజుల పెంపును వాయిదా వేస్తారా అనేది తేలాల్సి ఉంది.

## సీపీగెట్ నోటిఫికేషన్ విడుదల




తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉన్నత విద్యా మండలి 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసింది. జూన్ 13న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి ఈ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ మరియు ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ ప్రకారం సీపీగెట్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జూన్ 18వ తేదీ నుంచి ప్రారంభంకానుంది. ఆగస్టు మొదటి వారంలో ప్రవేశ పరీక్షలు ఉంటాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 297 కాలేజీల్లో పీజీ కోర్సులు, ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. పరీక్షలో భాగంగా ప్రవేశాలు కల్పించే విశ్వవిద్యాలయాలు: ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూహెచ్, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీల్లోని సీట్లను సైతం భర్తీ చేస్తారు. మొత్తం మూడు విడతల్లో సీట్లు భర్తీ చేయనున్నారు. తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూహెచ్, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీల్లోని సీట్లను సైతం భర్తీ చేస్తారు. మొత్తం మూడు విడతల్లో సీట్లు భర్తీ చేయనున్నారు. ఏపీ కోటాలో మార్పులు: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు నిండటంతో ఏపీ కోటా సీట్లకు ఈ ఏడాది నుంచి కోతపెట్టనున్నారు. గతంలో 15 శాతం సీట్లను ఏపీ విద్యార్థులకు కేటాయించేవారు. ఇక నుంచి ఏపీ విద్యార్థులు నాన్‌లోకల్ కోటాలో మాత్రమే పోటీపడాల్సి ఉంటుంది. ఈ సారి నుంచి దివ్యాంగ విద్యార్థులకు 5 శాతం రిజర్వేషన్ సైతం అమలు చేయనున్నారు. ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభతేదీ: జూన్ 18, 2025. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: జూలై 17, 2025. రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు తుది గడువు: జూలై 24, 2025. రూ.2 వేలు ఆలస్యం రుసుముతో దరఖాస్తుకు తుది గడువు: జూలై 28, 2025. ప్రవేశ పరీక్షలు: ఆగస్టు మొదటి వారంలో

# డబుల్ డెక్కర్ విధానంలో విశాఖ మెట్రో

>> దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్, ఎన్‌హెచ్ఏఐ సంయుక్తంగా భరించేలా ప్రణాళికలు సిద్ధ మవుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతలను ఏపీఎంఆర్సీ చేపట్టనుంది. మొదటి దశలో మూడు కారిడార్లు ఈ ప్రాజెక్టు మొత్తంగా 140.13 కిలోమీటర్ల మేర ప్రతిపాదించ బడినప్పటికీ, తొలి దశలో 46.23 కిలోమీటర్లలో మూడు కారిడార్లలో నిర్మాణం చేపడుతున్నారు. ఈ మొదటి దశలో సుమారు 20.16 కిలోమీటర్ల మార్గాన్ని డబుల్ డెక్కర్ విధానంలో అంటే కింద రోడ్డు, దానిపై ఫ్లైఓవర్, ఆపైన మెట్రో ట్రాక్ వచ్చేలా నిర్మిస్తారు. ముఖ్యంగా మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు, అలాగే గాజువాక నుంచి స్టీల్‌ప్లాంట్ మధ్య ఈ రెండు భారీ డబుల్ డెక్కర్ వంతెనలు రూపుదిద్దుకోనున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే, ఇది ఆసియా ఖండంలోనే అత్యంత పొడవైన మెట్రో డబుల్ డెక్కర్‌గా గుర్తింపు పొందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి కాగానే, ఆసియా ఖండంలోనే అత్యంత పొడవైన మెట్రో డబుల్ డెక్కర్ వంతెనగా విశాఖ ప్రాజెక్టు గుర్తింపు పొందనుంది. ప్రత్యేకంగా మొదటి దశ కింద కొమ్మాదిస్టీల్ తాటిచెట్లపాలెం చినవాల్తేరు అనే మూడు కారిడార్లకు ప్రణాళిక సిద్ధం చేశారు. కొమ్మాదిస్టీల్ ప్లాంట్ మధ్య నిర్మించే 34.40 కిలోమీటర్ల కారిడార్‌లోనే ఈ డబుల్ డెక్కర్ ట్రాక్ రానుంది. మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు 15.06 కిలోమీటర్ల మార్గంలో నిర్మించే డబుల్ డెక్కర్ వంతెన, ఎన్‌హెచ్ఏఐ ప్రణాళికలోని 8 ఫైవంతెనలను అనుసంధానిస్తూ ఒకే వంతెనగా రూపుదిద్దు కోనుంది. మరో డబుల్ డెక్కర్ వంతెన గాజువాక నుంచి స్టీల్‌ప్లాంటు మధ్య నిర్మించనున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో బోల్తా పడ్డ మామిడిపండ్ల లారీ




రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మామిడి పళ్లతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి తిమ్మాపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఈ ఘటన తిమ్మాపురం జాతీయ రహదారి పై ఉదయం సంభవించింది. పరిమితికి మించిన వేగంతో వెళ్తున్న లారీ ఒకే ఒక మలుపులో అదుపుతప్పి రోడ్డు మధ్య బోల్తా పడింది. దీంతో హైవేపై భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పరిమితికి మించిన వేగంతో దూసుకువచ్చిన లారీ తిమ్మాపూర్ వద్ద బోల్తా పడింది. ఇక ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడని సమాచారం. ఈప్రమాదం శనివారం ఉదయం జరగడంతో ఆ సమయంలో ఆ రోడ్డు మీద వెళ్లే స్కూల్ బస్సులకు చాలా ఇబ్బంది కలిగింది. దాదాపు 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయినట్లు తెలుస్తోంది. చుట్టు పక్కల లారీ బోల్తా పడ్డట్టు గమనించిన స్థానికుల వెంటనే దీని గురించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని లేపేందుకు ప్రయత్నించారు. ఇదిలా ఉంచితే నేషనల్ హైవే మీద మామిడి పళ్ల లారీ బోల్తా పడిందని తెలియగానే చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. రోడ్డుపై పడ్డ మామిడి పండ్ల కోసం ఎగబడ్డారు. సంచులు, బుట్టల పట్టుకుని వచ్చి అందినకాడికి మామిడిపళ్లను వాటిల్లో నింపుకుని అక్కడ నుంచి వెళ్లిపోయారు. అయ్యో ప్రమాదం జరిగిందే కనీసం లారీలో ఎవరైనా ఉన్నారోమే చూద్దాం,గాయపడ్డ వారికి సాయం చేద్దాం అనే ఆలోచనే లేదు. గాయపడ్డ లారీ డ్రైవర్‌ని పట్టించుకోకుండా మామిడిపండ్లు ఎత్తుకెళ్లే పనిలో బిజీగా అయ్యారు.

# ఈ నెల 16 న ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఇటీవలే ముగియగా, ఇప్పుడు విద్యార్థులు ఫలితాల కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలకు ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో చాలా మంది విద్యార్థులు ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో పాస్ కావడం కోసం ప్రయత్నిస్తే, మరికొందరు మార్కులను మెరుగు పరుచుకోవడానికి ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 29 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించారు. మూల్యాంకన ప్రక్రియ పూర్తి ఇప్పటికే ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఇక ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. మే 29 నుంచి మొదటి విడత మూల్యాంకనం, మే 31 నుంచి రెండో విడత మూల్యాంకనం చేపట్టారు. ఫలితాల విడుదల తేదీ ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. ఇంటర్ బోర్డు తాజా ప్రకటన మేరకు జూన్ 16న సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి. సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించినట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఫలితాలు వెల్లడైన తర్వాత అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షల్లో కీలకమైన ఇంటర్ మార్కులు ఈ సారి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుపై కీలక ప్రభావం చూపనున్నాయి. ఎందుకంటే జోసా కౌన్సెలింగ్, ఈఏపీసెట్, నీట్ వంటి వివిధ ప్రవేశ పరీక్షల్లో ఇంటర్ మార్కులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి.



# తిరుమలలో20వేల నుండి లక్షదాటిన భక్తులు !

1990వ సంవత్సరం వరకు రోజుకు 20 వేలమంది భక్తులు మాత్రమే తిరుమలకు చేరుకునేవారు. వచ్చిన అందరికి ఆలయం లోపల ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంక టేశ్వం స్వామిని మరీ దగ్గరగా వీక్షించేలా కులశేఖరపడి వరకు అనుమతించేవారు. 1992వ సంవత్స రంలో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రోజు వారీగా 30వేలకు చేరింది. దీంతో అదే సంవత్సరం ఆలయం లోపల రాములవారి మేడవరకు మాత్రమే అనుమతించి దేవుని దర్శనం చేయించేవారు. 2000లో రద్దీ పెరగడంతో వైకుంఠమ్ 2 కాంప్లెక్స్ నిర్మాణం ఇలా 2000వ సంవత్సరంలో ఈ రద్దీ కాస్త పెరిగి రోజుకు 60వేలమంది వరకు వచ్చేవారు. ఉన్న వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తులు అసౌకర్యానికి గురయ్యేవారు. దీన్ని తెలుసుకున్న అప్పటి రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలకమండలి అదనంగా మరో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ అవసరాన్ని గుర్తించింది. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య మరింతగా పెరగడంతో 2000 సంవత్సరంలో వైకుంఠమ్ 2 కాంప్లెక్స్ నిర్మించి క్రౌడ్మేనేజ్ చేశారు. అక్కడ నుండి ప్రతి ఏటా తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం శ్రీవారి భక్తులు రోజువారీగా అనూహ్యంగా లక్షమంది దాటడంతో ఔటర్ రింగురోడ్డు శిలాతోరణంవరకు కిలోమీటర్లు క్యూలైన్లలో భక్తులు ఎండకు, వానకు, చలికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సాధారణ రోజులలోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఇక వారాంతం, ప్రత్యేక పర్వ దినాలు, విశేషరోజుల్లో 1.50లక్షల మంది వరకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 3 నిర్మాణంతోనే వెలుపల క్యూలైన్ల నియంత్రణభక్తులు చేరుకుంటున్నారు.

# తల్లికి వందనం నిధులపై ఆరోపణలు నిరూపించాలి:మంత్రి సవిత

తల్లికి వందనం నిధులపై వైఎస్సార్‌సీపీ ఆరోపణలను మంత్రి సవిత తీవ్రంగా ఖండించారు. తల్లికి వందనం పథకం నిధులు ఒక్కొక్కరి నుంచి రూ.2వేల చొప్పున విద్యాశాఖ మంత్రి లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమన్నారు మంత్రి సవిత. ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి వైఎస్ రాజీనామా చేయగలరా? అని సవాల్ చేశారు. వైఎస్సార్‌సీపీ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని జగన్ తన సవాల్‌ను స్వీకరిస్తారా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ఇచ్చి మాట నిలబెట్టుకున్నారన్నారు. ఎంతమంది పిల్లలుంటే గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ తల్లికి వందనం పథకం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ కృషి ఎనలేనిది. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం. ఒక్కరుంటే 13వేలు, ఇద్దరుంటే 26వేలు, ముగ్గురుంటే 36వేలు, నలుగురుంటే 52వేలు, ఐదుగురుంటే 65వేలు అందజేశాం. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంపై పరిమితులు పెట్టలేదు, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. మౌలిక సదుపాయాలు గత ప్రభుత్వంతో పోలిస్తే అదనంగా దాదాపు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం. ఆ కిట్లల్లో పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, బ్యాగులు, టై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 రూపాయలు విలువ చేసే కిట్ అందజేశాం అన్నారు మంత్రి. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టల్స్ లకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. ఇంటర్ పిల్లలకు కూడా డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నాం. మెగా డీఎస్సీపై తొలి సంతకం అన్నాం చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైఎస్సార్‌సీపీ నేతలు 24 కేసులు పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైఎస్సార్‌సీపీ మొట్టి కాయలు వేసింది. ప్రజలు బుద్ధి ఎన్నికల్లో కూటమికి పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైఎస్సార్‌సీపీ మొట్టి కాయలు వేసింది. ప్రజలు బుద్ధి ఎన్నికల్లో కూటమిక ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏ నమ్మకంతో మాకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. రాష్ట్రం లోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ పాలనలో అనేక మంది సలహాదారులు ఉన్నప్పటికి రాష్ట్రాభి వృద్ధికి ఏమీ చేయలేద్దు అన్నారు. ఎన్నికల్లో జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారలేదు. మళ్లీ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఇచ్చే తల్లికి వందనం రూ.15 వేలల్లో పాఠశాల అభివృద్ధికి 2 వేలు, విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 13 వేలు వేశారు. లోకేష్ జేబుల్లోకి తల్లికి వందనం డబ్బులు 2వేలు వెళ్లాయని చెబుతున్నారు. నాసవాల్ స్వీకరి స్తారా వైఎస్సాం సీపీ ప్రజల్ని డైవర్ట్ చేయాలను కుంటుంది. డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. జగన్ కు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వలేదంటే ప్రజల్లో జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమోతోంది. అందరికి ఇబ్బంది పెట్టారు. అనవసరంగా నిందలు వేస్తే సహించేది లేదు. ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలి, డైవర్షన్ పాలిటిక్స్ మానాలి. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు. చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్నాం. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం అన్నారు సవిత.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక పంపిణీ



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత వేగంగా ముందుకు సాగుతోంది. పథక లబ్ధిదారులకు శుభవార్తను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా వీడియో సందేశం విడుదల చేశారు. 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా అందించడంతో పాటు విడతల వారీగా రూ.5 లక్షలు అందజేస్తున్నాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఉండాలని ఆయన సూచించారు. అదనపు రుణ సౌకర్యం లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించే ఏర్పాటు కూడా ప్రభుత్వం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయి. ఎలాంటి ఆటంకాలు లేకుండా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి" అని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులందరికీ ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది పేద కుటుంబాలు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునే అవకాశం పొందుతున్నాయి.

# ఢిల్లీలో సంభవించిన అగ్నిప్రమాదం ..సీసీఎస్ భవన్‌లో మంటలు





దేశ రాజధాని ఢిల్లీ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జన్‌పథ్ రోడ్డు లో ఉన్న సీసీఎస్ భవనంలో శనివారం ఉదయం మంటలు చెలరేగాయి. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుంది. దాదాపు 13 ఫైరింజన్లతో మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తోంది. జన్‌పథ్ రోడ్డులోని సీసీఎస్ భవనంలో అగ్నిప్రమాదం సభవించింది. 13 ఫైరింజన్లు ప్రమాద స్థలికి చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని అగ్నిమాపక శాక అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం రాలేదు. కాగా, ఇటీవలే ఢిల్లీలో వరుస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నివాస, వ్యాపార సముదాయాల్లో ఎక్కడో ఒకచోట మంటలు వ్యాపిస్తున్నాయి. ఇటీవలే ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో దిదిళీ భవనంలో ప్రభుత్వ కార్యాలయాలు, మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఉన్నాయి. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించలేదు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# హోల్డ్ లో యువ వికాసం దరఖాస్తులు



**హైదరాబాద్ :** తెలంగాణలో యువ వికాసం స్కీమ్ ను అమలు చేసే ప్రక్రియ మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వివిధ యూనిట్లకు వచ్చిన దరఖాస్తులను అధికారులు హోల్డ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. మరోపక్క ఈ పథకం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16.23 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే, అందులో 15.53 లక్షల దరఖాస్తులు వెరిఫై అయ్యాయి. అయితే, వీటిలో 6.6 లక్షల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని సంక్షేమ శాఖల అధికారులు చెబుతున్నారు. ఈ స్కీము ఈ నెల 2నే తొలి దశ కింద రూ. లక్షలోపు యూనిట్లను మంజూరు చేయాలనుకున్నప్పటికీ అది వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్కు భారీగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అనర్హులను గుర్తించాలని, అప్లికేషన్లను పునః పరిశీలించాలని సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హోల్డ్‌లో ఉన్న అప్లికేషన్లు అప్లికేషన్లను హోల్డ్‌లో పెట్టాలని కలెక్టర్లకు సర్కారు చెప్పినట్లు సమాచారం. దీంతో ఈ స్కీమ్ అమలులో జాప్యం తప్పదని తెలుస్తోంది. యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపిక బాధ్యత అధికారులదే అని నిబంధన ఉంది. దీని ప్రకారం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా అధికారుల అధీనంలో ఉండాల్సి ఉంది. అయితే, తుది జాబితాకు మంత్రుల ఆమోదం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడంతో దీనిపై పలు అనుమానాలు తుది జాబితాకు మంత్రుల ఆమోదం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడంతో దీనిపై పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఎమ్మెల్యేలు సూచించిన వారినే ఎంపిక చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు సూచించిన అభ్యర్థులే ఎంపి ఎంపిక కావడం వల్ల పథకం అమలుకు సంబంధించిన పారదర్శకతపై సూచించిన అభ్యర్థులే ఎంపి ఎంపిక కావడం వల్ల పథకం అమలుకు సంబంధించిన పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్ని దరఖాస్తులు వచ్చాయంటే? ఇక యువ వికాసానికి రాష్ట్ర వ్యాప్తంగా 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. బీసీలకు సంబం ధించి లక్ష 1.55 లక్షల యూనిట్లు కాగా, దరఖాస్తులు మాత్రం 8.01 లక్షలు వచ్చాయి. అలాగే ఎస్సీలకు సంబంధించిన లక్ష 1.44 లక్షల యూనిట్లు కాగా, దరఖాస్తులు 3.92 లక్షలు, ఎస్టీల లక్ష్మీ 91 వేల యూనిట్లుకు గాను దరఖాస్తులు 1.83 లక్షలు,ఈబీసీల లక్ష 51 వేల యూనిట్లకు దరఖాస్తులు 37 వేలు, క్రైస్తవులకు సంబంధించిన 5 వేల యూనిట్లకు గాను దరఖాస్తులు 4,604 వచ్చాయి. మొత్తం 5 లక్షల లబ్దిదారులను ఎంపిక చేయాలని లక్ష్యంతో పాటు, యూనిట్ విలువ తగ్గించుకోవాలని చెప్పినా స్పందన రాలేదు.

# గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు మంజూరు




తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో గద్దర్ పేరు ఎంతో విశిష్టమైనది. ప్రజా ఉద్యమాల కోసం తన జీవితాన్ని అర్పించిన విప్లవ కవి, ప్రజాగాయకుడు గద్దర్ సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్‌కు భారీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఆశయాల పరిరక్షణకు ప్రభుత్వ కృషి తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పోషించిన పాత్ర అమూల్యమైనది. గద్దర్ భావజాలాన్ని పరి రక్షించడం, ఆయన ఆలోచనలు,సాంస్కృతిక ప్రభావంపై పరిశోధనలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గద్దర్ స్మారక చిహ్నం నిర్మాణానికి ముందస్తు చర్యలు ఈ నిధుల విడుదలకు ముందే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ స్మారక చిహ్న నిర్మాణానికి హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో స్థలాన్ని కేటాయించింది. గద్దర్ స్ఫూర్తిని కొనసాగించే పరిశోధన కార్యక్రమాలు, ఆయన స్మారకార్థం చేపట్టే ప్రాజెక్టులు, గద్దర్ జయంతి వంటి కార్యక్రమాల నిర్వహణకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడనుంది. గద్దర్ రచించిన పాటలు, ఆయన చేసిన పోరాటాలు, అందించిన సృజనాత్మక సందేశాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయాలనేది ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దర్ చేసిన నిరంతర పోరాటానికి గుర్తింపుగా ప్రభుత్వం ఈ నిర్ణయంతీసుకున్నట్లు తెలుస్తోంది. సమానత్వానికి గద్దర్ పోరాటం ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక విభాగంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది. తన పాటలు, ప్రసంగాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం రగిలించడంలో గద్దర్ ముందున్నారు. 2023 ఆగస్టులో ఆయన మరణం ఒక శకానికి ముగింపు పలికినప్పటికీ, గద్దర్ ఫౌండేషన్ ద్వారా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇప్పటికే హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గద్దర్ స్మారక చిహ్నం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఫౌండేషన్ కార్యాచరణలు విస్తృతం గద్దర్ ఫౌండేషన్‌కు ఈ మూడు కోట్ల రూపాయల కేటాయింపు ద్వారా ఆయన ప్రబోధించిన సమానత్వం, న్యాయం, సాంస్కృతిక వైభవం వంటి విలువలను పరిరక్షించి, రాబోయే తరాలకు అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తోంది.

# రేపు సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ ప్రముఖుల భేటీ

ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు, నిర్మాతలు, నటులు ఆదివారం సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటలకు ఈ భేటీ జరగనుంది. తాజా రాజకీయ పరిణామాల మధ్య సినీ పరిశ్రమ నేతలు ప్రభుత్వంతో నేరుగా సంప్రదింపులు జరపడం చర్చనీయాంశంగా మారింది. తొలుత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయిన ఆ తర్వాత సీఎం చంద్రబాబును కలవనున్నారు సినీ పెద్దలు. అయితే ఏపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఇంత వరకు సినీ ప్రముఖులు సీఎంను కలిసింది లేదు. కేవలం డిప్యూటీ సీఎం పవన్‌ను మాత్రమే కలిశారు. అయితే, ఇటీవల థియేటర్ల బంద్‌కు సంబంధించిన విషయంపై స్పందించిన నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విషయంపై సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సినీ ప్రముఖులు ఒక్కసారైన సీఎంను కలిశారా అని ప్రశ్నించారు. ఆ తర్వాత రాష్ట్రంలోని థియేటర్ల పరిస్థితిపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వాలని సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేశారు. భేటీకి ప్రాధాన్యం అధికారులు రంగంలోకి దిగి పలు థియేటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను సినీ ప్రముఖులు కలవనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లయినా ఏపీలో అంతంత మాత్రంగానే సినీ ఇండస్ట్రీ ప్రభావం ఉంటుంది. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏమి కోరతారనే అంశంపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. చంద్రబాబు సూచన మేరకు సినీ ప్రముఖులకు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. అవకాశాలు ఈ భేటీకి మొత్తం 35 నుంచి 40 మంది సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అయితే సీఎం చంద్రబాబుతో కలిసేందుకు తెలుగు సినీ పరిశ్రమ నుంచి దర్శకులు బోయపాటి శ్రీనివాస్, త్రివిక్రమ్ శ్రీనివాస్, రాజమౌళి, నాగ అశ్విన్ ఉండగా, నిర్మాతలు అశ్వినీదత్, దిల్ రాజు, అల్లు అరవింద్, దానయ్య, కెవి రామారావు ఉన్నారు. వీరితో పాటు నటులు బాలకృష్ణ దగ్గుబాటి వెంకటేశ్, మంచు మనోజ్, సుమన్, ఆర్.నారాయణమూర్తి, నాని ఉన్నారు.

# ఇరాను కు ఆ గతి పట్టాల్సిందే-ట్రంప్



ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ చేసిన దాడులు సరైనవేనని ఆయన ప్రకటించారు. ఇరాన్ తమతో అణు ఒప్పందంపై ముందుకు రావలసిన అవసరం ఉందని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. అణు ఒప్పందానికి గడువు ఇచ్చాం - ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందానికి 60 రోజుల గడువు ఇచ్చామని, అది ముగిసిపోయినప్పటికీ ఇప్పటికీ ఇరాన్ స్పందించలేదని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ 61వ రోజు కూడా పూర్తైంది. ఇరాన్ ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా డీలుపై సంతకం చేయాలి. లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని హెచ్చరించారు. ఈ ప్రకటనతో ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడి పెంచే ధోరణిని స్పష్టంగా ప్రదర్శించారు. ఇజ్రాయెల్ చర్యలకు మద్దతుగా ట్రంప్ ఇజ్రాయెల్ దాడులపై అమెరికాకు ముందుగానే సమాచారం ఉందని ట్రంప్ తెలిపారు. అంతేగాక, ఈ దాడులు సరైన దిశలో ఉన్నాయని స్పష్టం చేశారు. ఇరాన్ తన వైఖరిలో మార్పు తీసుకురావాల్సిన సమయం ఇదే. లేకపోతే ఇజ్రాయెల్ చర్యలు మరింత తీవ్రంగా మారతాయి. మేము మౌనంగా ఉండం," అని అన్నారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలతో తాను ఇప్పటికీ గ్లోబల్ రాజకీయాల్లో ప్రాబల్యాన్ని కొనసాగిస్తున్నట్లు మరోసారి చాటిచెప్పారు.

# మొస్సాద్ వ్యూహం.. ఇరాన్ కు భారీ దెబ్బ

ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధంలో తాజాగా ఇజ్రాయెల్ చేపట్టిన వ్యూహాత్మక దాడులు ప్రపంచాన్ని శర్వరి చేస్తున్నాయి. ఈ దాడుల వెనుక ఇజ్రాయెల్ గూఢచార విభాగమైన మొస్సాద్ కీలక పాత్ర పోషించింది. గత కొన్నేళ్లుగా ఈ దాడులకు సంబంధించి వ్యూహాలను రూపొందిస్తూ, ఇరాన్ అంతర్గత ప్రాంతాల్లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నాలు చేసింది. ఈ ప్రణాళికల ఫలితంగా ఇప్పుడు ఇరాన్ కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సమర్థవంతంగా దాడులు చేపట్టగలిగింది.
డ్రోన్ల సాయంతో ఆపరేషన్ రైజింగ్ లయన్ ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరిట మొస్సాద్ ప్రారంభించిన ఈ గూఢచార దాడి అత్యంత రహస్యంగా ముందుకెళ్లింది. మొదట్లో ఇరాన్ లోపలికి రహస్యంగా కమాండోలను, పేలుడు పదార్థాలను చొప్పించడంతోపాటు టెహ్రాన్ సమీపంలో డ్రోన్ స్థావరాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత, ఆయా స్థావరాల నుంచి నడిపిన డ్రోన్ దాడుల ద్వారా ఇరాన్‌లోని క్షిపణి నిల్వలు, అణు కేంద్రాలను ధ్వంసం చేశారు. ఈ దాడులు అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడ్డాయి.
అణు శక్తిపై ప్రభావం - భారీ నష్టం ఈ ఆపరేషన్ ఫలితంగా ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అణు ఆయుధాల తయారీలో కీలకంగా ఉండే కేంద్రాలు నాశనమవడంతో దేశ రక్షణ వ్యవస్థపై ప్రభావం చూపింది. డ్రోన్ల దాడులతో తక్కువ సమయంలో పెద్ద స్థాయిలో నష్టాన్ని కలిగించగలగడం ఈ వ్యూహానికి విజయాన్ని చాటింది. ప్రస్తుతం ఇరాన్ ఈ దాడులకు బదులుగా ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్న అంశంపై అంతర్జాతీయంగా ఉత్కంఠ నెలకొంది.





# సైప్రస్‌లో మోదీ పర్యటన.. 20ఏళ్లలోఇదే మొదటిసారి!

ప్రధాని నరేంద్రమోదీ సైప్రస్ లో పర్యటించనున్నారు. ఆదేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని సైప్రస్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 15 మరియు 16 తేదీల్లో సైప్రస్ దేశానికి అధికారిక పర్యటన చేయనున్నారు. ఇది భారత ప్రధానమంత్రి యొక్క సైప్రస్ దేశానికి జరిగిన తొలి పర్యటనగా గుర్తించబడింది. గడిచిన 20 సంవత్సరాలలో భారతప్రధానమంత్రులు సైప్రస్ పర్యటించడం ఇది మొదటిసారి. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ కానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై ఆ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సందర్భంగానే ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు. మొత్తం ఐదు రోజులపాటు సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ప్రధానంగా భారతదేశం మరియు సైప్రస్ దేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతికవిభాగాలలో మాతో సహకారం పెంచడం, అలాగే క్షేత్రస్థాయి సైనిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం కోసం ప్లాన్ చేయబడింది. ప్రధాని మోదీ సైప్రస్ అధికారిక పర్యటనలో ప్రముఖ కార్యాలయులు మరియు సాంస్కృతిక కేంద్రాలను సందర్శించి, అక్కడి ప్రజలతోభేటీఅయ్యే అవకాశం ఉంది. భారతీయ వ్యాపార వర్గాల ప్రతినిధులతో సైప్రస్ లో వ్యాపార సంబంధాలను బలోపేతం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ పర్యటన భారతదేశం మరియు సైప్రస్ మధ్య ఉన్న బంధాన్ని మరింత ప్రగాఢం చేస్తుంది.

# 6 ఏళ్ల చిన్నారిపై 75 ఏళ్ల వృద్ధుడి అరాచకం

రాజధాని లక్నోలోని బంత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మానవత్వాన్ని మచ్చిక చేసిన షాకింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల నమ్మకాన్ని తూర్పార వేసిన 75 ఏళ్ల వృద్ధుడు తన మనవరాలిపైనే లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ అమానవీయ ఘటన మే 8వ తేదీన చోటుచేసుకుంది. సంఘటన వెలుగులోకి రావడానికి కొన్ని రోజులపాటు ఆలస్యం అయినా, బాధిత చిన్నారి తల్లి ధైర్యంగా పోలీసులను ఆశ్రయించడంతో నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఒక్క కుటుంబానికే కాక, సమాజానికే పెద్దగా దెబ్బ తగిలినట్టుగా మారింది. పెద్దలపై విశ్వాసం నిలబెట్టుకోవడమంటే ఏమిటి?బాధిత బాలిక రెండో తరగతిలో చదువుతున్న చిన్నారి. ఆమె తండ్రి ఉద్యోగ రీత్యా ఇంటికి దూరంగా ఉండగా, ఆమె తల్లి బంధువులను కలవడానికి వెళ్లింది. ఈ సందర్భాన్ని వృద్ధుడు - చిన్నారి తాత - అనుకూలంగా మలుచుకొని, అమాయక బాలికను మామిడి పండ్లు ఇస్తానని" మాయమాటలతో తన పాత ఇంటికి తీసుకెళ్లాడు. బాధితురాలి ఇంటి నుండి దాదాపు 100 మీటర్ల దూరంలో ఉన్న ఆ ఇంట్లో బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారి తన 4 ఏళ్ల సోదరి, 2.5 ఏళ్ల సోదరుడితో కలిసి ఇంట్లో ఒంటరిగా ఉండటం, నిందితుడికి అవకాశంగా మారింది. బాలిక ధైర్యంగా చెప్పిన వాస్తవాలు - వ్యవస్థ స్పందన సాయంత్రం తల్లి ఇంటికి తిరిగి వచ్చిన తరువాత బాలిక జరిగిన విషయాన్ని వివరంగా చెప్పింది. మొదట్లో గ్రామస్థులలో కొంతమంది ఈ విషయం బయటకు రాకుండా చూస్తే బాగుంటుందని సూచించినా, బాధితురాలి తల్లి తమ కూతురి కోసం న్యాయం కోరుతూ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే స్పందించిన బంత్రా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి రాణా రాజేష్ సింగ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. సామాజికంగా మానసికంగా కలిచివేసిన ఘటన ఒక తాతను, పెద్దలను నమ్మి చిన్నారులు పెరిగే ఈ దేశంలో, ఇలాంటి



ఘటనలు ప్రతి కుటుంబాన్ని కలవరపెడుతున్నాయి. ఇది ఒక వ్యక్తి పాపపు చేష్టలు మాత్రమే కాదు - ఇది సమాజం మనుషుల మధ్య నమ్మకాన్ని భంగం చేసే ఘటన. చిన్నారి శరీరానికి కాకుండా ఆమె మనస్సుకు పడ్డ గాయం భయంకరమైనదిగా మిగిలిపోతుంది. ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే, సమాజంలో పిల్లలపై జరిగే అఘాయిత్యాలను ఉపేక్షించకుండా, కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. కఠిన శిక్షలే నివారక మార్గం ఈ తరహా కేసులపై తీర్పులు త్వరగా రావడం, నిందితులకు ఉక్కుపాదం వేసే శిక్షలు విధించడం మాత్రమే కాదు - పిల్లల భద్రతకు సంబంధించి సంఘాలు, ప్రభుత్వ వ్యవస్థలు సమగ్ర చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలపై దాడులు మరింత పెరుగుతున్న నేపథ్యంలో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి పిల్లలపై రక్షణ పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది.

# హనీమూన్ హత్యకేసులో షాకింగ్ ట్విస్ట్.. మరో హత్యకు ప్లాన్ చేసిన సోనమ్!

ఇండోర్‌కు చెందిన యువ వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్య కేసులో ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న వివరాలు భయానక అనుమానాలను కలిగిస్తున్నాయి. అతని భార్య సోనమ్ రఘువంశీ, వివాహం అనంతరం రోజుల్లోనే తన ప్రియుడు రాజ్ కుష్వాహాతో కలిసి భర్తను హత్య చేయాలని పథకం వేసినట్టు మేఘాలయ పోలీసులు నిర్ధారించారు. శాంతియుతంగా ఉన్న కుటుంబంలో ప్రేమ, వ్యభిచారం, కుట్రలు కలిసి జరిగిన ఈ కథలో శరీరాన్ని మాయం చేసి, నిజాన్ని దాచేయాలని ప్రయత్నించిన రోమాంచిత నాటకం నడిచింది. ఫిబ్రవరిలోనే పథకం సిద్ధం పోలీసుల దర్యాప్తు ప్రకారం, ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సోనమ్, రాజ్ కుష్వాహా కలిసి రాజా రఘువంశీని హత్య చేయాలని నిర్ణయించారు. మొదట సోనమ్ అదృశ్యమైందని నమ్మించే పథకాలను సిద్ధం చేశారు. నదిలో కొట్టుకుపోయిందని అనిపించడమో, లేక ఆమె స్థానంలో మరో అపరిచిత మహిళను హత్య చేసి, ఆ మృతదేహాన్ని సోనమ్‌దిగా నమ్మించి, నిజం బయటపడే వరకు అజ్ఞాతంలోకి వెళ్లిపోవాలని హంతకులు పథకం పన్నినట్టు మేఘాలయ పోలీసులు వెల్లడించారు. కానీ అవన్నీ విఫలమవడంతో సోనమ్ తన ప్రణయ స్నేహితులైన రాజ్, ఆకాష్, విశాల్‌లతో కలిసి షిల్లాంగ్ వెళ్ళింది. అక్కడ నాంగ్రియాట్ ప్రాంతంలో ముందస్తు ప్లాన్ ప్రకారం నిందితులు రాజా రఘువంశీ హత్యను అమలు చేశారు. మే 23: హత్య దారుణ రూపం ఎస్పీ సయీమ్ వెల్లడించిన వివరాల ప్రకారం మే 23న మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:18 గంటల మధ్య వీరంతా కలిసి వైసాడాంగ్ జలపాతం వద్దకు వెళ్లారు. అక్కడ అసోంలో కొనుగోలు చేసిన కత్తితో రాజ్, ఆకాశ్, విశాల్ ముగ్గురూ సోనమ్ ఎదుటే రాజాపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని లోయలో పడేశారు. "ఆకాష్ షర్ట్‌పై రక్తపు మరకలు ఉండటంతో, సోనమ్ తాను ధరించిన రెయిన్‌కోట్‌ను అతనికి ఇచ్చింది. తర్వాత ఆ రెయిన్‌కోట్‌కు కూడా రక్తం అంటడంతో ఆకాష్ దాన్ని పారేశాడు. సోనమ్, రాజా అద్దెకు తీసుకున్న టూవీలర్‌ను కూడా వారు ఒకచోట వదిలేశారు" అని ఎస్పీ వివరించారు. సోనమ్ అదృశ్యమైందని భావించిన సమయంలో పోలీసులు ఈ రెయిన్‌కోట్, టూవీలర్‌ను స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా పరారీ ప్రణాళిక హత్య అనంతరం రాజ్ కుష్వాహా విశాల్‌కు ఇచ్చిన బురఖాను సోనమ్‌కు అందించాడు. అది ధరించిన సోనమ్ పోలీస్ బజార్‌కు వెళ్లి, అక్కడి నుంచి టాక్సీలో గువాహటి చేరుకుంది. అక్కడి నుంచి బస్సులో పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురికి, అక్కడి నుంచి బస్సుల్లో పాట్నా, ఆరా మీదుగా లక్నోకు ప్రయాణించింది. లక్నో నుంచి బస్సులో ఇండోర్ చేరుకుంది. ఇంతలో మేఘాలయ మీడియా ఒక టూర్ గైడ్‌ను ఇంటర్వ్యూ చేయగా అతను సోనమ్, రాజాలను మరో ముగ్గురు వ్యక్తులతో చూసినట్టు చెప్పాడు. దర్యాప్తులో మోసాల జాలం సిలిగురిలో ఎక్కడైనా ప్రత్యక్షమై తనను ఎవరో కిడ్నాప్ చేశారని నాటకం ఆడాలని రాజ్ సోనమ్‌కు సూచించాడు. రాజా మృతదేహం మారుమూల ప్రాంతంలో ఉండటం వల్ల దొరకదని, పోలీసుల విచారణకు ఒకటి రెండు నెలలు పడుతుందని వారు భావించారు. ఈలోగా బాధితురాలిగా డ్రామా ఆడాలని సోనమ్ ప్లాన్ వేసింది. అయితే, జూన్ 8న సోనమ్ ఇండోర్ విడిచి వెళ్లినప్పుడు మేఘాలయ పోలీసులకు చెందిన రెండు బృందాలు సివిల్ దుస్తుల్లో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకు చేరుకున్నారు. "యూపీలో ఆకాశ్‌ను మొదట అరెస్ట్ చేయడంతో రాజ్ కంగారుపడ్డాడు. వెంటనే సోనమ్‌కు ఫోన్ చేసి తాను కిడ్నాప్ గ్యాంగ్ నుంచి ఇప్పుడే తప్పించుకున్నానని కుటుంబ సభ్యులకు చెప్పమని సూచించాడు. ఈ విధంగా ఘాజీపూర్‌లో ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది" అని ఎస్పీ సయీమ్ తెలిపారు. నిందితుల వాంగ్మూలాలు నమోదు - నేరం జరిగిన తీరును రీకన్‌స్ట్రక్ట్ చేయనున్న పోలీసులు మేము వారి వాంగ్మూలాలను నమోదు చేస్తున్నాము. వారిని ప్రశ్నిస్తున్నాం. మరిన్ని ఆధారాలు సేకరించి, నేరం జరిగిన తీరును రీకన్‌స్ట్రక్ట్ చేస్తాం" అని సయీమ్ చెప్పారు. ఈ కేసులో నిర్దేశిత 90 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేస్తామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నిందితులందరినీ ఈ నెల 11న ఎనిమిది రోజుల పోలీసు కస్టడీకి తరలించారు.

# లండన్‌లో హిందూ యువకులపై దాడి: మత విద్వేషమేనా?





లండన్ లోని హ్యారో ప్రాంతంలో మే 30న ముగ్గురు హిందూ యువకులపై దాడి జరిగిన సంగతి ఆలస్యంగా బయటపడింది. బాధితుల్లో ఇద్దరు భారతీయులు కాగా, మరొకరు శ్రీలంక హిందువుగా గుర్తింపు పొందారు. బాధితులు భారతీయులు, శ్రీలంకకు చెందిన వారని తెలుసుకున్న తర్వాతే ఈ దాడి జరిగిందని సమాచారం. ఈ ఘటనలో ఇద్దరు యువకులు స్పృహ కోల్పోగా, ముగ్గురికి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. ఇది మత విద్వేషంతో జరిగిన దాడేనని అధికార టోరీ పార్టీకి చెందిన ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ బ్రిటిష్ పార్లమెంటులో ఆరోపించారు. అయితే, పోలీసులు మాత్రం ఇది జాతి వివక్ష దాడి అనడానికి ప్రస్తుతం ఆధారాలు లేవని చెబుతున్నారు. ఏం జరిగిందో పూర్తి వివరణ మే 30న 2021 ఏళ్ల వయసున్న ముగ్గురు హిందూ యువకులు లండన్ లోని హ్యారో రిక్రియేషన్ గ్రౌండ్‌కు క్రికెట్ ఆడేందుకు వెళ్లారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో పార్కులోని ఓ కేఫ్ వద్ద కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిలో కొందరు మహిళలు హిజాబ్ ధరించి ఉండటంతో వారు ముస్లిం కుటుంబానికి చెందినవారై ఉండొచ్చని బాధితులు భావించారు. ఆ సమయంలో కేఫ్ వద్ద ఉన్న ఓ వ్యక్తి యువకులను అడ్డగించి మా కుటుంబం వైపు ఎందుకు చూస్తున్నారు?" అని ప్రశ్నించాడు. దానికి యువకులు బదులిస్తూ స్నేహితులు క్రికెట్ ఆడటాన్ని చూస్తున్నామని, వారి కుటుంబాన్ని చూడలేదని సమాధానమిచ్చారు. దీంతో అప్పటికి ఆ వివాదం సద్దుమణిగినట్టే కనిపించింది. దాడికి దారితీసిన ప్రశ్న సుమారు 30 నిమిషాల అనంతరం పార్కులో ఓ బెంచ్‌పై కూర్చున్న ఈ యువకుల వద్దకు 20 ఏళ్లున్న యువకుడు వచ్చాడు. మీరు ఎక్కడివారు? శ్రీలంక వారా? భారతీయులా?" అని ప్రశ్నించాడు. బాధితుల్లో ఒకరైన శ్రీలంక యువకుడు అవును, మేం భారతీయులం, శ్రీలంక వారం" అని చెప్పిన వెంటనే ముగ్గురు పెద్ద వయసు వ్యక్తులు వారిపై దాడికి పాల్పడ్డారని బాధితుల్లో ఒకరైన బ్రిటిష్ ఇండియన్, గుజరాతీ హిందూ యువకుడి సోదరి మీడియాకు తెలిపారు. దుండగులు వారిని కిందపడేసి విచక్షణరహితంగా తన్నారని, పిడిగుద్దులు కురిపించారని వాపోయారు. భయంతో బయటకే రావడం లేదని కుటుంబసభ్యుల ఆవేదన దాడి జరిగినప్పుడు తన సోదరుడి చేతికి గుడిలో కట్టించుకున్న పవిత్ర దారం (రక్ష) ఉందని బాధితుడి సోదరి తెలిపారు. దాడి చేసిన వారిలో ఒక వ్యక్తి మొరాకో ఫుట్‌బాల్ టీషర్ట్ ధరించి ఉన్నాడని, దానిపై హకీమీ" అనే పేరు, 2" అనే నంబర్ ఉన్నాయని ఆమె గుర్తుచేశారు. ఈ ఘటన తర్వాత నా సోదరుడు తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నాడు. బయటకు రావాలంటేనే భయపడుతున్నాడు, సిగ్గుపడుతున్నాడు. అతను ఇంతకు ముందెన్నడూ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదు. ఇటీవలే మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తిచేశాడు. దాడి జరిగిన తర్వాతి వారం నుంచి రెండు వారాల క్లినికల్ ప్లేస్‌మెంట్‌కు వెళ్లాల్సి ఉండగా, అది కూడా వాయిదా పడింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగి రెండు వారాలు గడుస్తున్నా పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించలేదని, పోలీసుల దర్యాప్తు తీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసుల స్పందన ఈ ఘటనపై మెట్రోపాలిటన్ పోలీసులు స్పందిస్తూ ఘటనా స్థలంలో గొడవ జరిగిందని తమకు సమాచారం అందిందని, ఒక వ్యక్తి తలకు గాయాలవడంతో ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అయితే, ఈ దాడి జాతి వివక్షతో జరిగిందని చెప్పడానికి ప్రస్తుతం ఎలాంటి ఆధారాలు లేవని, దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు. జాతి విద్వేషం ఆధారాలు లేవని స్పష్టం మరోవైపు, గురువారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించిన టోరీ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్, ఇది "మత విద్వేషంతో" జరిగిన దాడి అని ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లండన్ వంటి నగరంలో ఇలాంటి దాడులు జరగడం ఆందోళనకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. బ్రిటిష్ పార్లమెంట్‌లో చర్చ టోరీ పార్టీకి చెందిన ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఈ ఘటనను ప్రస్తావించారు. ఇది మత విద్వేషానికి చెందిన దాడిగా అభివర్ణిస్తూ, పూర్తి దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సహజంగా బహుళ సంస్కృతి కలిగిన లండన్‌లో ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళన కలిగించే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు. విదేశాల్లో మైనారిటీ హిందూ సముదాయంపై ఇటువంటి దాడులు జరిగినప్పుడు పోలీసుల స్పందన మందగమనంగా ఉండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అసోంలో ఉద్రిక్తతలు: ధుబ్రిలో కాల్చివేత ఉత్తర్వులు !


జూన్ 9న ధుబ్రి పట్టణంలోని హనుమాన్ ఆలయం సమీపంలో మాంసం ముక్కలు కనిపించడంతో హిందూ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై వెంటనే అధికారులు జూన్ 10న నిషేధాజ్ఞలు విధించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, మత ఘర్షణలు సృష్టించేందుకు ఒక మతపరమైన బృందం" ప్రయత్నిస్తోందని, అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా హెచ్చరించారు. ధుబ్రి జిల్లాలో రాత్రి సమయాల్లో కనిపిస్తే కాల్చివేత (షూట్ ఎట్ సైట్) ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని సంచలన ప్రకటన చేశారు. పరిస్థితిని సమీక్షించేందుకు ఆయన ధుబ్రిలో పర్యటించారు. ధుబ్రిలో అశాంతి చెలరేగిన నేపథ్యం కొన్ని రోజులుగా ధుబ్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జూన్ 9న ధుబ్రి పట్టణంలోని ఓ ఆలయం సమీపంలో మాంసం ముక్కలు కనపడటంతో స్థానికులు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు 10న పట్టణంలో నిషేధాజ్ఞలు విధించి, మరుసటి రోజు మంగళవారం, జూన్ 11న వాటిని ఉపసంహరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ధుబ్రికి చేరుకుని పరిస్థితిని అంచనా వేశారు. హిమంత బిశ్వ శర్మ ఘాటు స్పందన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు నేను గౌహతికి చేరుకున్న వెంటనే కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేస్తాం. రాత్రిపూట ఎవరైనా బయట తిరిగినా లేదా రాళ్లు రువ్వినా వారిని అరెస్టు చేస్తారు" అని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్), సీఆర్పీఎఫ్ బలగాలను మోహరిస్తామని, ధుబ్రిలోని నేరస్థులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న ప్రతి ఒక్కరినీ తీవ్రంగా పరిగణిస్తాం" అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వారం రోజులుగా ధుబ్రిలో శాంతిభద్రతల పరిస్థితి సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. జూన్ 7న జరిగిన బక్రీద్ పండుగ మరుసటి రోజు అంటే జూన్ 8న జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయం ముందు గుర్తుతెలియని వ్యక్తులు ఒక ఆవు తలను ఉంచారని, ఈ ఘటనపై హిందూ, ముస్లిం వర్గాల వారు శాంతియుతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అయితే, ఆ మరుసటి రోజు మళ్లీ అదే ఆలయం ముందు ఆవు తలను ఉంచడమే కాకుండా, రాత్రి సమయంలో రాళ్లు కూడా రువ్వారని ఆయన వివరించారు. మతతత్వ బృందాల కుట్రల ఆరోపణలు ఒక మతపరమైన బృందం ధుబ్రిలో అశాంతిని సృష్టించడానికి చురుకుగా పనిచేస్తోందని నాకు సమాచారం అందింది. అందుకే నేను ధుబ్రికి వచ్చాను. జిల్లాలో రాత్రిపూట కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు అమల్లో ఉంటాయి" అని శర్మ పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, బక్రీద్‌కు ఒక రోజు ముందు, జూన్ 6న, "నబిన్ బంగ్లా అనే సంస్థ ధుబ్రిని బంగ్లాదేశ్‌లో విలీనం చేయాలనే లక్ష్యంతో రెచ్చగొట్టే పోస్టర్లను ప్రదర్శించిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజలకు ముఖ్యమంత్రి సందేశం వచ్చే ఏడాది ఈద్ రోజున తానే స్వయంగా ధుబ్రికి వస్తానని, మరుసటి రోజు కూడా అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఒక వర్గం వారు ఇలాంటి అలజడులు సృష్టించడాన్ని మా ప్రభుత్వం అనుమతించదు. దీన్ని మేం సహించం. ధుబ్రి జిల్లా మా చేతుల్లోంచి జారిపోవడానికి మేం ఒప్పుకోం" అని పేర్కొన్నారు. విభేదాలు, ప్రోద్బలాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు శర్మ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాలనలో చట్టాన్ని అతిక్రమించే ఎలాంటి చర్యలు సహించబోమని చెప్పారు

# ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేసిన బ్లూమ్‌బర్గ్

ముఖేష్ అంబానీ మరోసారి ప్రపంచ కుబేరుల్లో దూసుకెళ్లారు ప్రపంచ సంపన్నుల జాబితాలో భారతీయ పారిశ్రామిక దిగ్గజాలు మరొకసారి తమ సత్తా చాటారు. ప్రముఖ ఆర్థిక సమాచార సంస్థ బ్లూమ్‌బర్గ్ విడుదల చేసిన 2025 బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 17వ స్థానం సంపాదించారు. ఇది ఆయన అర్హతను మరోసారి నాణ్యంగా నిరూపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత సంపన్నులుగా గుర్తించబడిన టాప్ 500 మందిలో అంబానీతో పాటు మరికొంతమంది భారతీయులు కూడా ఉన్నారు. గౌతమ్ ఆదానీ 20వ స్థానంలో నిలిచారు. ఇలా టాప్ 100 జాబితాలో మొత్తం తొమ్మిది మంది భారతీయులు చోటు దక్కించుకోవడం గర్వకారణం. ఇది భారతీయ పారిశ్రామిక వికాసం మరియు ఆర్థిక సామర్థ్యాన్ని ప్రతిబింబించే సంఘటనగా నిలిచింది. బ్లూమ్‌బర్గ్ టాప్ 100లో ఉన్న భారతీయ కుబేరులు ప్రపంచవ్యాప్తంగా అత్యంత సంపన్నుల జాబితాగా బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రసిద్ధి చెందింది. ఈ జాబితా రోజూ నవీకరించబడుతూ, ప్రతి కుబేరుడి మొత్తం ఆస్తుల విలువను మార్కెట్ విలువ, పెట్టుబడులు, వాటాలు మొదలైన అంశాల ఆధారంగా గణిస్తుంది. 2025 జూన్ నాటికి విడుదలైన తాజా జాబితాలోని భారతీయుల వివరాలు ఇలా ఉన్నాయి:
ముఖేష్ అంబానీ - 17వ స్థానం, గౌతమ్ ఆదానీ - 20వ స్థానం, శివ నాడార్ (హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు) - 41వ స్థానం, షాపూర్ మిస్త్రీ - 52వ స్థానం, సావిత్రి జిందాల్ - 59వ స్థానం, అజీమ్ ప్రేమ్‌జీ (విప్రో వ్యవస్థాపకుడు) - 69వ స్థానం, సునీల్ మిట్టల్ (ఎయిర్‌టెల్) - 73వ స్థానం, దిలీప్ సంఘ్వీ (సన్ ఫార్మా) - 79వ స్థానం, లక్ష్మీ మిట్టల్ (ఆర్సెలార్ మిట్టల్) - 86వ స్థానంఈ జాబితాలో చోటు దక్కించుకున్న వారంతా తమ రంగాల్లో విశేషంగా కృషి చేసి, ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాలు విస్తరించిన వారు. వారు ప్రతిదశలో భారతీయ పెట్టుబడిదారులకు ప్రేరణగా నిలిచారు. ఈ జాబితాలో మహిళలుగా సావిత్రి జిందాల్ చేరడం మరింత విశేషం. ఆమె ఇండియన్ స్టీల్ ఇండస్ట్రీలో ఓ గొప్ప నాయకురాలిగా గుర్తింపు పొందారు.



# మాన్‌సూన్ రెగెట్టా పోటీలు రద్దు.. కారణమేంటంటే?



హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ మాన్‌సూన్ రెగెట్టా చాంపియన్‌షిప్ 2025లో పలు అంచనాల మధ్య షెడ్యూల్ అయిన ఐదో రోజు పోటీలు అనూహ్యంగా రద్దయ్యాయి. శుక్రవారం పోటీలు రద్దయ్యాయి. తీవ్రమైన వాతావరణ ప్రతికూలతలు, బలమైన గాలులు, వర్షపాతం కారణంగా నిర్వాహకులు అన్ని గటజాల (సెయిలింగ్) పోటీలను రద్దు చేయాల్సి వచ్చింది. దీంతో ఇప్పటివరకు అగ్రస్థానాల్లో ఉన్నవారికి పతకాలు ఖరారు కాగా, మిగతావారు నిరాశ చెందారు. 12 రేసుల సిరీస్‌లో ఇంకా నాలుగు రేసులు మిగిలి ఉన్నాయని చాంపియన్‌షిప్ నిర్వాహకులు పేర్కొన్నారు. మెరుగైన ప్రదర్శన ఈ పోటీ రద్దుతో ఇప్పటికే పాయింట్ల పట్టికలో ముందున్నవారికి గట్టి లాభం చేకూరింది. ఇప్పటివరకు జరిగిన నాలుగు రోజుల రేసుల్లో మెరుగైన ప్రదర్శన చేసిన గటర్లు వారి స్థాయిని నిలబెట్టుకున్నారు. ఫలితంగా వారికి పతకాలు ఖరారయ్యాయి. శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగితే టాప్‌లో ఉన్న వారికి ట్రోఫీలు అందచేస్తామని వారు తెలిపారు. ఇదిలా ఉంటే ఆసియా క్రీడల ప్రతిభాన్వేషణలో భాగంగా గత రెండు నెలలుగా యాచ్‌క్లబ్ లో శిక్షణ పొందుతున్న తెలంగాణలోని వివిధ గ్రామాలకు చెందిన యువ సెయిలర్లకు సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి సైదులు, ప్రధాన కార్యదర్శి తిరుపతి బహుమతులు అందజేశారు.

వార్త

పుస్తకం గొప్పతనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు,అది మనకు అందించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది."

- మహాత్మా గాంధీ

# డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేసిన మూడో బ్యాటర్



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా స్టార్ ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్ అరుదైన ఘనతను సాధించాడు. ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన తొలి బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. అంతేకాకుండా ఐసీసీ టోర్నీ ఫైనల్స్‌లో సౌతాఫ్రికా తరఫున సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా కూడా రికార్డ్ అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఫైనల్లో మార్క్‌రమ్(159 బంతుల్లో 11 ఫోర్లతో 102 బ్యాటింగ్) శతకంతో చెలరేగారు. ఈ సెంచరీతో పలు రికార్డ్స్‌ను తన పేరిట లిఖించుకున్నాడు.డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో సెంచరీ సాధించిన మూడో బ్యాటర్ మార్క్‌రమ్ కాగా అతని కన్నా ముందు ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఈ ఫీట్ సాధించారు. భారత్‌తో జరిగిన డబ్ల్యూటీసీ 2023 ఫైనల్‌లో ట్రావిస్ హెడ్(163), స్టీవ్ స్మిత్(121) సెంచరీలు అందుకున్నారు. అయితే ఈ ఇద్దరూ తొలి ఇన్నింగ్స్‌లోనే ఫీట్ సాధించారు. కానీ మార్క్‌రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో శతకం అందుకోవడం విశేషం.లార్డ్స్ వేదికగా మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన మార్క్‌రమ్, రెండో ఇన్నింగ్స్‌లో శతకం సాధించడం ద్వారా మరో ఘనతను అందుకున్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన టెస్ట్‌లో డకౌట్ అవ్వడంతో పాటు సెంచరీ బాదిన 9వ బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. 1980 తర్వాత లార్డ్స్‌లో ఈ ఫీట్ సాధించిన మూడో బ్యాటర్‌గా నిలిచాడు. మార్క్‌రమ్ కంటే ముందు 2002లో మైకేల్ వాన్ భారత్‌తో జరిగిన టెస్ట్‌లో ఈ ఫీట్ సాధించగా 2016లో పాకిస్థాన్ ప్లేయర్ మిస్బా ఉల్ హక్ ఈ ఘనతను అందుకున్నాడు.ఓ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీతో పాటు వికెట్లు తీసిన నాలుగో సౌతాఫ్రికా క్రికెటర్‌గానూ మార్క్‌రమ్ గుర్తింపు పొందాడు.అత్యధిక సెంచరీ అతని కన్నాముందు బ్రూస్ మిచెల్, గ్రేమ్ పొలాక్, జాక్వస్ కల్లీస్ ఈ ఫీట్ సాధించారు. లార్డ్స్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ చేసిన మూడో ఆటగాడు: వెస్టిండీస్ దిగ్గజాలు క్లైవ్ లాయిడ్, వివ్ రిచర్డ్స్ తర్వాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఐసీసీ ఫైనల్‌లో సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. టెస్టుల్లో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గా మార్క్‌రమ్ నిలిచాడు. ఈ క్రమంలో అతను ఏబీ డివిలియర్స్ ను అధిగమించాడు. మార్క్‌రమ్ నాలుగో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు చేయగా డివిలియర్స్ 2 సెంచరీలు నమోదు చేశాడు. ఓవరాల్‌గా నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో సునీల్ గవాస్కర్, గ్రేమ్ స్మిత్‌లు ఉన్నారు. ఈ ఇద్దరు నాలుగు శతకాలు నమోదు చేశారు.రెండో ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో సౌతాఫ్రికా గెలుపు ముంగిట నిలిచింది. 282 పరుగుల భారీ లక్ష్య చేధనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన సౌతాఫ్రికా మూడో రోజు ఆట ముగిసే సమయానికి 56 ఓవర్లలో 2 వికెట్లకు 213 పరుగులు చేసింది.ఎయిడెన్ మార్క్‌రమ్‌కు తోడుగా కెప్టెన్ టెంబా బవుమా(121 బంతుల్లో 5 ఫోర్లతో 65 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు అజేయంగా 143 పరుగులు జోడించారు. సౌతాఫ్రికా విజయానికి 69 పరుగుల అవసరం కాగా ఆస్ట్రేలియాకు 8 వికెట్లు కావాలి. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ ఒక్కడే రెండు వికెట్లు తీసాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్ లో చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్, జోష్ హాజెల్‌వుడ్



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టెయిలెండర్లు మిచెల్ స్టార్క్, జోష్ హాజెల్‌వుడ్ అద్భుత ప్రదర్శన చేశారు.ఐసీసీ ఫైనల్స్ చరిత్రలోనే 10వ వికెట్‌కు అత్యధిక పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు.ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ సందర్భంగా మిచెల్ స్టార్క్(136 బంతుల్లో 5 ఫోర్లతో 58), జోష్ హాజెల్‌వుడ్ (53 బంతుల్లో 2 ఫోర్లతో 17)లు 10వ వికెట్‌కు 59 పరుగులు జోడించారు. ఈ క్రమంలో ఈ ఇద్దరూ 50 ఏళ్ల రికార్డ్‌ను బ్రేక్ చేశారు. ఆస్ట్రేలియా జోడీ డెన్నిస్ లిల్లే, జెఫ్ థామ్సన్ 1975 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో వెస్టిండీస్‌పై 10 వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఇప్పటి వరకు ఐసీసీ ఫైనల్స్‌లో 10వ వికెట్‌కు ఇదే అత్యధిక భాగస్వామ్యం. తాజాగా ఈ రికార్డ్‌ను స్టార్క్‌జోష్ హాజెల్ వుడ్ అధిగమించారు.వన్డే ప్రపంచకప్ ఐసీసీ ఫైనల్స్‌లో 10వ వికెట్‌కు నమోదైన భాగస్వామ్యాలు,59 మిచెల్ స్టార్క్‌జోష్ హాజెల్‌వుడ్, డబ్ల్యూటీసీ 2025,41డెన్నిస్ లిల్లీజెఫ్ థామస్సన్‌వన్డే ప్రపంచకప్ 1975 ఫైనల్22సయ్యద్ కిర్మాణిబల్విందర్ సంధు, వన్డే ప్రపంచకప్ 1983 ఫైనల్,తాజా ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్, జోష్ హాజెల్‌వుడ్ మరో రికార్డ్ అందుకున్నారు. ఈ ఇద్దరూ కలిసి టెస్ట్ క్రికెట్‌లో 10వ వికెట్‌కు మూడు 50 ప్లస్ పార్ట్‌నర్‌షిప్స్ నమోదు చేశారు. ఈ క్రమంలో వారు న్యూజిలాండ్‌కు చెందిన బీజే వాట్లింగ్, ట్రెంట్ బౌల్ట్ రికార్డ్‌ను సమం చేశారు.ఓవర్‌నైట్ స్కోర్ టెస్ట్‌ల్లో 10వ వికెట్‌కు అత్యధిక 50 ప్లస్ భాగస్వామ్యాలు నమోదు చేసిన జోడీలు వీరే,3 - మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్,3 - బీజే వాట్లింగ్, ట్రెంట్ బౌల్ట్,2 - సిడ్నీ కాలావే, ఆల్బర్ట్ ట్రాట్,2 - అలాన్ డొనాల్డ్, షాన్ పొలాక్,2 - పాల్ అల్లాట్, బాబ్ విల్లిస్,2 - టెర్రీ ఆల్డర్‌మాన్, జియోఫ్ లాసన్,2 - జానీ బెయిర్‌స్టో, జేమ్స్ అండర్సన్,2 - మురళీధరన్, చమిందా వాస్,2 - జాసన్ గిలెస్పీ, గ్లెన్ మెక్‌గ్రాత్.144/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా మిచెల్ స్టార్క్ - జోష్ హాజెల్ వుడ్ భాగస్వామ్యంతో రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులు చేసింది. దాంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది.కెప్టెన్ టెంబా అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన సౌతాఫ్రికా నిలకడగా ఆడుతోంది. 41 ఓవర్లు ముగిసే సమయానికి 2 వికెట్లకు 173 పరుగులు చేసింది. క్రీజులో ఎయిడెన్ మార్క్‌రమ్(81 బ్యాటింగ్)తో పాటు కెప్టెన్ టెంబా బవుమా(48 బ్యాటింగ్) ఉన్నారు. ర్యాన్ రికల్టన్(6), వియాన్ మల్డర్(27) నిరాశపరిచారు. సౌతాఫ్రికా విజయానికి 109 పరుగులు అవసరం కాగా ఆసీస్ విజయానికి 8 వికెట్లు కావాలి.స్కోర్లు ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్,సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్,ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్,సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 42 ఓవర్లలో 173/2.

# చరిత్ర సృష్టించిన ఐపీఎల్ 2025 ఫైనల్

భారతదేశంలో క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదు - అది ఒక ఉత్సవం, ఒక భావోద్వేగం. 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫైనల్ మ్యాచ్ క్రికెట్ వీక్షణలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. మునుపటి అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. 2021 టీ20 ప్రపంచకప్‌లో జరిగిన భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ కంటే కూడా ఎక్కువ మంది వీక్షకులను ఆకర్షించి చరిత్ర సృష్టించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) జట్ల మధ్య ఈ నెల 3న జరిగిన ఈ హోరాహోరీ పోరును దేశవ్యాప్తంగా ఏకంగా 169 మిలియన్ల మంది టెలివిజన్‌లో వీక్షించినట్లు బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (బార్క్) గణాంకాలు వెల్లడించాయి.డిజిటల్ వ్యూస్ 2021 టీ20 ప్రపంచకప్‌లో దాయాదుల పోరును 166 మిలియన్ల మంది వీక్షించగా ఇప్పుడు ఆ రికార్డు బ్రేకయ్యింది. డిజిటల్ వేదికలపై కూడా ఈ ఫైనల్ మ్యాచ్ వీక్షకుల సంఖ్యలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. అధికారిక స్ట్రీమింగ్ భాగస్వామి అయిన జియోహాట్‌స్టార్ లో తొలి ఇన్నింగ్స్ సమయంలోనే 578 మిలియన్లకు పైగా వీక్షకులు మ్యాచ్‌ను చూశారని సంస్థ తెలిపింది. మొత్తం మీద ఈ మ్యాచ్ 67.8 కోట్లు (678 మిలియన్లు) డిజిటల్ వ్యూస్‌ను సాధించి, 2021 ఐసీసీ ఈవెంట్‌లో భారత్ పాకిస్థాన్ మ్యాచ్ డిజిటల్ వీక్షకుల సంఖ్యను కూడా అధిగమించింది. ఈ అద్భుతమైన వీక్షకుల సంఖ్య వెనుక అనేక కారణాలున్నాయి.అభిమానులను ముఖ్యంగా 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవడం, స్టార్ క్రికెటర్



విరాట్ కోహ్లీ ప్రదర్శన లక్షలాది మంది అభిమానులను ఆకట్టుకుంది. మ్యాచ్‌లో ఫిల్ సాల్ట్ విధ్వంసకర ఆరంభం, కీలక వికెట్లు పడిన సందర్భాలు, ఉత్కంఠభరితమైన చివరి ఓవర్లు, మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లీ భావోద్వేగ సంబరాలు వీక్షకుల సంఖ్యను అమాంతం పెంచాయి.వారానికోసారి విడుదలైన ఐపీఎల్ టోర్నమెంట్‌లో క్రీడా నాటకీయత, సెలబ్రిటీల ఆకర్షణ, డిజిటల్ వేదికల ద్వారా సులువుగా అందుబాటులో ఉండటం వంటి అంశాలు లీగ్ ను కొత్త శిఖరాలకు చేర్చుతున్నాయి. 2025 సీజన్ మొత్తంలో వారానికోసారి విడుదలైన వీక్షకుల గణాంకాలు కూడా స్థిరమైన వృద్ధిని కనబరిచాయి. ఐపీఎల్ 2025 ఫైనల్, భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌లకున్న ఆదరణను కూడా మించిపోవడం ప్రపంచ క్రికెట్ వినోద రంగంలో ఈ టోర్నమెంట్ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది.డిజిటల్ మాధ్యమాల్లో క్రీడల వీక్షణలో డిజిటల్ స్ట్రీమింగ్ అంతర్భాగంగా మారుతున్న తరుణంలో రాబోయే సంవత్సరాల్లో ఐపీఎల్ ప్రేక్షకుల భాగస్వామ్యాన్ని ఎలా పునర్నిర్వచిస్తుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.టెలివిజన్‌తో పాటు డిజిటల్ మాధ్యమాల్లోనూ ఈ మ్యాచ్‌కు అపూర్వ స్పందన లభించింది. ఓటీటీ ప్లాట్‌ఫాంలు, యూట్యూబ్ లైవ్ స్ట్రీమింగ్, సోషల్ మీడియా అప్డేట్స్ ద్వారా కూడా కోట్లాదిమంది ఈ పోరును నేరుగా లేదా ప్రత్యక్షంగా అనుసరించారు. ఇది ఇండియన్ క్రికెట్ వ్యాపార రంగాన్ని, మార్కెటింగ్ సామర్థ్యాన్ని మరోసారి నిలువెత్తు చూపింది.



# దర్శకుడిగా రాహుల్ రామకృష్ణ తొలి అడుగు!

సహజనటుడి నుంచి దర్శకుడిగా.. రాహుల్ రామకృష్ణ కొత్త ప్రయాణం తెలుగు సినీ అభిమానులకు తన సహజ నటనతో పాటు చమత్కారమైన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన నటుడు రాహుల్ రామకృష్ణ, ఇప్పుడు దర్శకుడిగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అర్జున్ రెడ్డి సినిమాలో శివ పాత్రతో తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయిన ఆయన, తర్వాత జాతిరత్నాలు, భరత్ అనే నేను, గీత గోవిందం, బ్రోచేవారెవరురా వంటి అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. సహాయ పాత్రల్లోనూ మెప్పించగల నటుడు అని సినీ ప్రపంచానికి నిరూపించిన రాహుల్, ఇప్పుడు కెమెరా వెనకకు వెళ్లేందుకు ముందుకొచ్చారు.ఈ విషయాన్ని స్వయంగా రాహుల్ రామకృష్ణ స్వయంగా ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించండి" అని పేర్కొంటూ ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఇది చూసిన అభిమానులు, సినీ వర్గాలు, కొత్త కళాకారులు అందరూ ఒక్కసారిగా ఆసక్తితో ఈ కొత్త ప్రయాణం వైపు మొగ్గుచూపుతున్నారు. ఈ చిత్రానికి రాహుల్ స్వయంగా నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు సమాచారం.2017లో విడుదలైన అర్జున్ రెడ్డి సినిమాలో శివ పాత్ర ద్వారా రాహుల్ రామకృష్ణ అందరి మనసుల్లో నిలిచిపోయారు. ఆ పాత్రలోని హాస్యం, నైజంపైన అభిప్రాయాలు చెప్పే తీరు - ప్రేక్షకులను కనెక్ట్ చేసింది. తరువాతి సినిమాల్లోనూ అదే పంథాలో సాగుతూ, ఆయన ప్రతి సినిమాలోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా జాతిరత్నాలు వంటి సినిమాల్లో ఆయన పాత్రలు ప్రేక్షకులను తెగ నవ్వించాయి. నటుడిగా తనకు వచ్చిన ఆదరణ, రచయితగా ఉన్న అభిరుచి కలిసికట్టుగా పనిచేసి ఇప్పుడు దర్శకుడిగా మారేందుకు ఆయనను ప్రేరేపించినట్లు తెలుస్తోంది.సినీ పరిశ్రమలో నటుడిగా తన ముద్ర వేసుకున్న రాహుల్ రామకృష్ణ, ఇప్పుడు దర్శకుడిగా ఎలా మెప్పిస్తారో అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కథనం పట్ల ఆయనకున్న శ్రద్ధ, హాస్యాన్ని చొప్పించడంలో ఉన్న మేటి ప్రతిభ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా నిలిపే అవకాశముంది. ఇతర కీలక అంశాలపై అధికారిక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

# సక్సెస్ పై.. సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. తన జీవితంలో గతం కంటే ఇప్పుడు ఎక్కువ సక్సెస్ ను సొంతం చేసుకున్నట్లు హీరోయిన్ సమంత తెలిపారు. తన దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛగా ఉండడమని చెప్పారు. సమంత ప్రధాన పాత్రలో సినిమాలు వచ్చి దాదాపు రెండేళ్లు అవుతుండగా, తాను విరామం తీసుకోవడం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. విరామం తీసుకున్న తర్వాత విజయానికి నిర్వచనం మారిందని అర్థమైందన్నారు.విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు.నిర్మాణ రంగం ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారు.సమంత సినిమాల పరంగా బిగ్ స్క్రీన్ పై పూర్తిస్థాయిలో కనిపించి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఇటీవల వచ్చిన శుభం మూవీలో మాతాజీ అనే అతిథి పాత్రలో కనిపించారు. ఆమె మొదటిసారి నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి శుభంతో మంచి ప్రశంసలు అందుకున్నారు. వెబ్ సిరీస్ దానితోపాటు మా ఇంటి బంగారం అనే సినిమాను కొన్ని నెలల క్రితం ప్రకటించారు. ఆ తర్వాత ఎలాంటి అప్డేట్ ఇవ్వని సామ్, షూటింగ్ జూన్ నెలలోనే ప్రారంభం కానుందని రీసెంట్ గా వెల్లడించారు.రక్త్ బ్రహ్మాండ్ వెబ్‌సిరీస్ లో కూడా సామ్ ప్రస్తుతం యాక్ట్ చేస్తున్నారు. అందులో మహారాణి రోల్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. 2025లోనే సిరీస్ స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. అయితే ఇకపై వరుసగా చిత్రాలతో మూవీ లవర్ ను అలరిస్తానని ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు.




# కన్నప్ప ట్రైలర్ పై కీలక ప్రకటన

కన్నప్ప ట్రైలర్‌కు ముహూర్తం ఖరారు - అభిమానుల్లో ఉత్సాహం మంచు ఫ్యామిలీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం కన్నప్ప నుంచి ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అప్డేట్ వచ్చేసింది. సినిమా ప్రారంభం నుండి విశేషంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్ విడుదల తేదీపై ఇటీవల కొన్ని అనిశ్చితులు నెలకొన్నా, తాజాగా చిత్ర బృందం అధికారికంగా స్పష్టత ఇచ్చింది. ఈరోజు సాయంత్రం 6 గంటలకు కన్నప్ప ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు హీరో మంచు విష్ణు తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ప్రకటించారు. ఈ మేరకు చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. మొదట ట్రైలర్‌ను నిన్న విడుదల చేయాలన్న యూనిట్ నిర్ణయం, గుజరాత్‌లో చోటుచేసుకున్న విమాన ప్రమాదంతో వాయిదా పడగా, ఇప్పుడు కొత్త తేదీతో ఉత్సాహాన్ని పెంచింది.శివ భక్తుడి జీవితం ఆధారంగా భారీ స్కేల్‌లో తెరకెక్కుతోన్న పౌరాణిక గాథ ఈ చిత్రంలో మంచు విష్ణు టైటిల్ రోల్‌గా కన్నప్ప గా దర్శనమివ్వనున్నారు. పౌరాణిక ఇతిహాసాల్లో ప్రసిద్ధి చెందిన శివ భక్తుడు కన్నప్ప జీవితగాథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. దర్శకుడిగా పాపులర్ టీవీ సీరియల్ మహాభారతం తో పేరు తెచ్చుకున్న ముఖేశ్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దేందుకు మేకర్స్ కృషి చేస్తున్నారు. కథాంశం, నేపథ్యం, కళల సమన్వయం, సాంకేతిక విలువల పరంగా ఇది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాలు విశ్వసిస్తున్నాయి.ప్రభాస్, బాలీవుడ్ సెలబ్రిటీలతో భారీ తారాగణం ఈ చిత్రంలో కేవలం టాలీవుడ్ మాత్రమే కాదు, పాన్ ఇండియా స్థాయిలో అగ్రతారలు తమ పాత్రల ద్వారా ఆకట్టుకునేలా కనిపించనున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం గతంలోనే వెల్లడించింది. ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్టులో భాగమవుతున్నారు. తారాగణం పరంగా కూడా సినిమా పైన ఆసక్తి మరింత పెరిగేలా ఉంది. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు వినోదంతో పాటు, ఆధ్యాత్మిక అనుభూతి కూడా కలిగిస్తుందని భావిస్తున్నారు. గౌరవార్థం వాయిదా - ఇప్పుడు మళ్ళీ ప్రారంభం ముందుగా చిత్ర యూనిట్ జూన్ 13న ట్రైలర్ విడుదలకు ప్లాన్ చేసింది. కానీ అదే రోజున గుజరాత్‌లో చోటుచేసుకున్న విమాన ప్రమాదంలో అనేక మంది మృతి చెందడంతో, సంతాప సూచకంగా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. తాజాగా పరిస్థితులు సాధారణమవుతుండటంతో, ట్రైలర్‌ను జూన్ 14 (ఈరోజు) సాయంత్రం 6 గంటలకు విడుదల ఈ నిర్ణయానికి అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నెల 27న సినిమా విడుదల - భారీ అంచనాలు ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌లు, పాటలతో సినిమా పట్ల అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా ˊకన్నప్ప సినిమా విడుదల కానుంది. విడుదలకు ముందే ట్రైలర్ ద్వారా చిత్ర బృందం సినిమాలోని ప్రధాన ఘట్టాలు, విజువల్ గ్రాండియర్‌ను ప్రేక్షకులకు చూపించాలనే ఉద్దేశంతో ముందుకు వస్తోంది. భక్తి, త్యాగం, శివునిపై అపారమైన శ్రద్ధ ప్రధానంగా సాగే ఈ కథ, తెలుగు సినిమా ప్రేక్షకులకు కొత్తదనం, గంభీరత కలిగిన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు.




# శ్రీలీల బర్త్ డే స్పెషల్ భగత్ సింగ్ నుండి పోస్టర్ విడుదల

టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకెళ్తున్న శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు!టాలీవుడ్‌కి పెళ్లి సందడి సినిమాతో పరిచయమైన కన్నడ క్యూటీ శ్రీలీల, కొంత కాలంలోనే టాప్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగిపోయింది. తన చలనచిత్ర ప్రయాణం మొదలైనప్పటి నుంచి వరుసగా హిట్స్ అందిస్తూ, ప్రేక్షకుల మనసులను దోచుకుంది. తన ప్రత్యేకమైన నటన, ఎనర్జిటిక్ డాన్స్‌లు, చప్పట్లకు బాసటగా నిలిచే స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఎంతో మందిని ఆకట్టుకుంటోంది. ఇటీవలే విడుదలైన ˊధమాకా చిత్రం శ్రీలీల కు తిరుగులేని విజయాన్ని అందించింది. ఆ సినిమా సక్సెస్‌తో ఆమెకు టాలీవుడ్‌లో భారీగా ఆఫర్లు వచ్చాయి. ఒకేసారి ఆరు పైగా సినిమాల్లో నటిస్తూ టాలీవుడ్‌లో బిజీ స్టార్‌గా మారిపోయింది.మాస్, క్లాస్ అన్న తేడా లేకుండా ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న శ్రీలీల 2023లో శ్రీలీల సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించిన గుంటూరు కారం సినిమా ఎంతో హైప్‌తో విడుదలై, ఆమెకు టాప్ హీరోయిన్ల సరసన నిలబడే అవకాశం ఇచ్చింది. పక్కా మాస్ హీరోతో నటించినా, క్లాస్ సీన్లలోనూ తన అభినయం ద్వారా ప్రేక్షకుల్ని మంత్రముగ్ధులను చేసింది. దీంతో టాలీవుడ్‌లో శ్రీలీల స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న మాస్ జాతర, అక్కినేని అఖిల్ సరసన లెనిన్, తమిళంలో శివ కార్తికేయన్‌తో పరాశక్తి, హిందీలో కార్తీక్ ఆర్యన్తో ఆషిఖి 3, అలాగే కిరీటి రెడ్డితో తెలుగు కన్నడ ద్విభాషా చిత్రం జూనియర్ వంటి పలు సినిమాల్లో నటిస్తోంది. ఒకవేళ ఈ సినిమాల్లో రెండు మూడు హిట్స్ అయినా ఆమెకు టాలీవుడ్‌తో పాటు పాన్‌ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తో విషెస్ తెలిపిన ఉస్తాద్ భగత్ సింగ్ టీమ్ ఈ రోజు (జూన్ 14) శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్ విడుదల చేసి బర్త్ డే విషెస్ తెలియజేసింది. ఆ పోస్టర్‌లో శ్రీలీల చేతిలో కాఫీ కప్‌తో, సింపుల్ లుక్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తూఅభిమానుల మనసులను గెలుచుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, ఇటీవలే పవన్ కళ్యాణ్ సెట్లో అడుగుపెట్టగా, శ్రీలీల కూడా షూటింగ్‌కి జాయిన్ అయ్యింది. మేకర్స్ వీలైనంత త్వరగా ఈ చిత్రం షూటింగ్‌నుపూర్తిచేయాలని చూస్తున్నారు.శ్రీలీలకు పాన్‌ఇండియా స్థాయి ఆఫర్లు - ఉత్తర దిక్కు వైపూ దూసుకెళ్తున్న స్టార్‌శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ వైపుగా అడుగులు వేస్తోంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్‌తో చేస్తున్న ఆషిఖి 3 ప్రాజెక్ట్ ఆమెకు ఉత్తర భారతదేశంలో గుర్తింపు తెచ్చే అవకాశం కల్పిస్తోంది. అలాగే తమిళనాట శివ కార్తికేయన్‌తోˊపరాశక్తి సినిమాలో నటించడం కూడా ఆమె మల్టీ ఇండస్ట్రీ స్కోప్‌కు మార్గం వేసింది. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లు విజయవంతమైతే, శ్రీలీల భారతీయ సినిమా రంగంలో అగ్ర నాయికగా ఎదగడం ఖాయం.ఈ నేపథ్యంలో శ్రీలీల పుట్టినరోజు ఆమె కెరీర్‌కు కీలక మలుపుగా మారనుంది. అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత విజయాలను ఆశిస్తూ సోషల్ మీడియా ద్వారా ట్రెండ్ చేస్తున్నారు.

# సినీ, టీవీ నటుడు ఎ. గోపాలరావు కన్నుమూత

అనారోగ్యంతో బాధపడుతూ స్వగృహంలో మృతి సినీ, టెలివిజన్ రంగంలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటుడు అల్లం గోపాలరావు(75) శనివారం ఉదయం 8 గంటల సమయంలో హైదరాబాదులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం విషమంగా ఉండడంతో ఇంటికే



పరిమితమయ్యారు. అయితే శనివారం ఉదయం హఠాత్తుగా ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారి, కన్నుమూశారు. ఆయన మృతి సినీ మరియు టీవీ పరిశ్రమలకు తీరని లోటుగా మారింది. సహజంగా, వాస్తవికంగా నటించే ప్రతిభాశాలి గోపాలరావు మృతితో తెలుగు టెలివిజన్ రంగం ఒక అద్భుత నటుడిని కోల్పోయింది. భౌతిక కాయానికి సినీ ప్రముఖుల నివాళి - కుటుంబ సభ్యుల విషాదం గోపాలరావుకు భార్య విమల, ఇద్దరు కుమారులు అనిల్, సునీల్ ఉన్నారు. పెద్ద కుమారుడు అనిల్ కూడా తన తండ్రి బాటలోనే సినీ రంగంలో అడుగుపెట్టి, టీవీ సీరియల్స్‌తో పాటు కొన్ని సినిమాల్లో కూడా నటిస్తున్నారు. గోపాలరావు మృతి వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు వారి నివాసానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి తుదినివాళులు అర్పించారు. ఆయన అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ మహాప్రస్థానంలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొనగా, పలువురు కళాకారులు, సన్నిహితులు వారి బాధను పంచుకున్నారు.గోపాలరావు నటనా జీవితం - సాధారణ పాత్రల్లో అసాధారణ ప్రతిభ అల్లం గోపాలరావు సినీ ప్రయాణం ఎక్కువగా టీవీ సీరియల్స్ ద్వారానే వెలుగులోకి వచ్చినప్పటికీ, చిన్న పాత్రల ద్వారా పెద్ద మనిషిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన నటించిన పాత్రల్లో వాస్తవికత, మృదుత్వం స్పష్టంగా కనిపించేది. ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఆయన పాత్రలు తీరు ఉండేది. కుటుంబపోరాటాలు, నాటకీయత ఎక్కువగా ఉన్న సీరియల్స్‌లో ఆయన శాంతస్వభావ గల తండ్రి పాత్రలు, పెద్దమనిషి పాత్రలు ఎంతో ప్రశంసలు పొందాయి. కొన్ని సినిమాల్లో చిన్నపాటి పాత్రలతో తన ముద్ర వేశారు. ఆయన నటనలో తలమానికంగా కనిపించిన నిగూఢ భావప్రదర్శన ఎన్నో హృదయాలను తాకింది.పరిశ్రమలో సానుకూల వ్యక్తిత్వం - ఫిల్మ్ నగర్ సంతాపం తెలుగు సినీ పరిశ్రమలో గోపాలరావు ఒక సానుకూల వ్యక్తిత్వం కలవారు. సహనటులతో మంచి సంబంధాలు కలిగి ఉండేవారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్‌ఎన్‌సిసి) మేనేజ్మెంట్ కమిటీ గోపాలరావ..